సీరియల్

సుంచోంగ్ డైరీ

రచన: రోమన్ కిమ్

అనువాదం. శ్రీ కొడవటిగంటి

5

మర్నాడుదయం పెందలాడే హిదాకా, సుజుకీ మొదలైన ఆఫీసర్లు నుమారు ఇరవై మంది ఇయ్యి ఆఫీసులో జూదాలు మేమంతా ట్రక్కులో కినుతుముగాకు బయలుదేరాం గ్లూడియోలుండేఆవరణలో ఒకవిశాల మైన పార్కు, అందులో చిన్న గుట్టలూ, దేవదారు తోపులూ, వెదుళ్ల తోపులూ, అక్కడక్కడ మండపాలూ, తెల్లవాళ్ళ తుటీరాలూ వున్నాయి

మేము బస్సాగేచోటికి సమీపంలోనే ట్రక్కునుంచి దిగి మెయిన్ గేటుకేసి నడిచాం సమ్మెదార్లు ముళ్ళ తీగెల కంచెలు అడ్డంపెట్టారు హైచ్చుకేకలు చూస్తే ఆ తీగెలోకి వారు విద్యుచ్ఛక్తికూడా పంపినట్లు కనిపిస్తుంది ఎత్తయిన ఇనుప కంచె మీదుగా అవరణలో నిర్మించబడిన అవరోధాలూ, వాటి పక్కనే పికెట్ చేసేవాళ్ళు లీలగా కనిపించారు వారి చేతుల్లో ఆయుధాలుంటేవు వారి వాలకం కూడా దౌష్ట్యం పూరితంగాలేదు వాళ్ళు తెల్లటి స్వెట్టర్లూ, పాంటులూ ధరించారు ఆడవాళ్ళు ముచ్చటగా "ఖాకీ"లు ధరించారు చెట్లమధ్య ఎక్కడనుంచో లౌడ్ స్పీకర్ అరుస్తోంది "కామ్రేడ్స్, త్వరగా భోజనం ముగించి మీ మీ స్థానాలకు వెళ్లండి, పటులవిభాగం వెనక నది అడ్డగోడ దగ్గర డ్యూటీ చేస్తున్నవారిని విడుదల చెయ్యాలి సౌండ్ డిపార్టుమెంట్ కామ్రేడ్‌లు దయచేసి మూడవ మండపంవద్దకు వెళ్ళండి"

అక్కడి దృశ్యం సినిమాచిత్రం తీయబోయే ముందున్నట్టే వుంది

మాలో కొందరు "ఎక్సర్సైజ్" అయిపోయాక వద్దకు వెళ్ళాము మిగిలిన వాళ్ళు మెయిన్ గేటు సమీపంలో చెట్లక్రింద నిలబడ్డారు. కొద్ది సేపటి కల్లా మాడు విమానాలు వచ్చి స్టూడియోకు ఎగువగా గుండ్రంగా తిరిగి వెళ్ళిపోయాయి మరికొంత సేపటికి పీబుయా స్టేషన్ వైపునుంచి కొన్ని జీప్‌లూ, ట్రక్కులూ వస్తూ కనబడ్డాయి మా పోలీసులవస్తున్నారు కాబోలు అనుకున్నాం కాని అవి దగ్గరికివేగాక అందులోనుంచి పూర్తిపైనికి సంరంభంతో అమెరికన్ మిలిటరీ పోలీసులు దిగారు తరవాత అమెరికన్ సైనికులు టామీగన్‌లతో సహా దిగారు వారి వెనకగా సాయుధ శకటాలసేనం వచ్చాయి

మరికొంతసేపయాక మాడు టాంకులు వచ్చాయి వాటివెనక కార్లలో అమెరికన్ మిలిటరీ ఆఫీసర్లు వచ్చారు ఒక కారులో సినిమా కెమేరాలవాళ్లున్నారు ఆఖరుదాపానంలో ఒకజనరల్ కూచున్నాడు ఉన్నట్టుండి ఆయా ఒక శకటెట్టి, స్టూడియో ద్వారపక్కన వున్న ఇంటి కప్పుకేసి చూపాడు ఆయన కారు గిర్రున తిరిగి ఒక కొండకేసి వేగంగా పోయింది ఆ కొండమీద ఒక ఇల్లున్నది దాన్ని అమెరికనులు సైనికాధికారులకు ఉపయోగిస్తున్నట్టుంన్నారు ద్వారపక్కవున్న ఇంటికప్పుమీదికి తెల్లదుస్తులు ధరించిన ఇద్దరు వ్యక్తులు తగ్గారు నేను ఫీల్డు గ్లాసెస్ నుంచి చూసి వాళ్లు ఆడపిల్లలని తెలుసుకున్నాను వారు పిట్టగోడమీద కూచుని ఏదో తింటున్నారు వాళ్ళద్దేతుల్లోనూ ఒక కెమెరా కూడాలేదు

ఆఖరుకు మాపోలీసులుకూడా అమెరికన్ ట్రక్కులలో, ఒక టాంకును వెంటతీసుకుని విచ్చేశారు అది జపానీ టాంకు అని తెలుస్తూనేఉంది కొందరు పోలీసులుకిందదిగి, చప్పున లైనుగా ఏర్పడి, మా కార్లు బాగా పైకి ఎగ్గుతూ రోడ్డువెంట మార్చివేస్తూ రాసాగారు. వారు పెత్తిన శిరస్త్రాణాలు పెట్టుకుని, రివాల్వర్లూ, తవ్వుగోలలూ, గొడ్డళ్ళూ, తీగె కత్తెరలూ పట్టుకుని ఉన్నారు

స్టూడియో అవరణమీద మళ్ళీ విమానాలు తిరిగాయి ఒకటి ఎంతదిగి వచ్చిందంటే, దేవదారు చెట్ల తలలనూ, ఇంటికప్పుమీది అమ్మాయి అమా రాచుకునేట్టు కనబడింది అమ్మాయి చప్పునదిగి వెళ్ళిపోయారు కాడ్ స్పీకర్ మళ్ళీ అరిచింది. ఏమన్నదీ మాకు వినిపించలేదు ప్రమాదాల్పులు ఆరంభం కాలేదని విసిగి కాబోలు అవి వెళ్ళిపోయాయి కమ్యూనిస్టు సమ్మెదార్లు కొద్ది నిమిషాల్లో వెళ్ళిపోయారు రోడ్డు వెంబడి ఉన్న చెట్ల వెనకనుంచి వారి పాట ఇంకా వినిపిస్తూనే ఉంది ఇప్పుడు మాటలు తెలియటంలేదు కాని ట్యూనను వినిపిస్తోంది "మీరంటే భయంలేదు-మేమంటే మీకు భయం" అంటున్నట్టుగా ఉందా పాట

మొట్టమొదటగా చైతన్యం వచ్చింది మా పోలీసులకు వాళ్లున్నటాంకు చప్పున ముందుకు దూకింది తెరచిఉన్న ద్వారంగుండా దానివెనుకగా జనం తోసుకుపోయి, సమ్మెదార్లు నిర్మించిన అడ్డాలను గొడ్డళ్ళతో, గునపాలతో ధ్వంసం చెయ్యసాగారు గారు మేము నిశ్శబ్దంగా మా ట్రక్కులన్న చోటికి వెళ్ళి, వాటిలో పట్నానికి తిరిగి వచ్చేశాము

అమెరికన్ సైనికదళాలూ, జపానీ పోలీసులూ కలిసి జరిపిన ఈ "సంయుక్త చర్య" గురించి మర్నాటి పత్రికల్లో పడింది. ఇందులో కాల్చబడ్డ అమెరికన్ కాల్బలకు బ్రిగేడియర్ జనరల్ హెచ్ ఎఫ్ టి హాఫ్‌మన్ వాయు కత్వం వహించాడు చర్య నంతిమదినిమాశాలను చిత్రీకరించినవాడు మేజర్ జనరల్ విలియంబేక్ - అమ్మకు సేన యొక్క మొదటి అశ్విక దళం కాయకుడు 3 వేల జపాన్ పోలీసులూ, ఒక జపానీ పోలీసు టాంకూ 150 మంది అమెరికన్ మిలిటరీ పోలీసులూ, వాహన సహితమైన ఒక కాల్బల దళమూ, ఆరుపాయుధ శకటాలూ, 55 మిల్లీ మీటర్ల ఫిరంగులూ అమర్చిన 3 షెర్మన్ టాంకులూ చర్యలో పాల్గొన్నాయి

కమ్యూనిస్టు పత్రికలు తమ సంగతో పాన్ని దాచలేదు అధికారులు తమను రెచ్చగొట్టి పాయుధ సంఘర్షణ తెచ్చిపెట్టి ఆ సాకుతో సమ్మెదార్లను కాల్చివేయ్యటానికీ, కార్మికసంఘాలను నిర్మూలనం చెయ్యటానికీ యత్నించారనీ, సమ్మెదార్లు ఈ ఎత్తుగడ గ్రహించి ప్రదర్శనతో మెరవలు తున్నారనీ ఈ పత్రికలు రాశాయి ఒక కమ్యూనిస్టు పత్రిక కొనకముగా సంఘటనను ప్రచురిస్తూ, "యుద్ధనౌకలు తప్ప అన్నీ తెచ్చారు!" అని శీర్షిక పెట్టింది

జనరల్ బేజ్ కమ్యూనిస్టు సమ్మెదార్లపై దెబ్బతీయటాని కాందుకు సంకల్పించాడో వారు తరువాత తెలిసింది కనుకనుగా సమ్మెదార్లకు పాలు తోళ్ళాయి కమ్యూనిస్టు దళాలు బయలుదేరి వస్తున్నట్టు ఆయన తెలియచ్చిదిట ఈ గాస్త జపాన్ దొంగ సుంకాలోపల సమ్మెదార్లు కలయం చేసుకుని ఊరేగి వెళ్లారు

6

ఒక్క దెబ్బతో కమ్యూనిస్టులను అణచటం అమెరికన్లవల్ల కాలేదు కనుకనుగా చర్య విఫలమయింది మాకు చాలా ఆశాభంగమయింది

మా కార్యాలయాలు మటుకు విజయగర్వంగా పనిచేస్తున్నాయి యుద్ధం ముగిసినట్టే చికియాంగ్‌లో కొమింటాంగ్‌కూ, వైశాలోని మా సర్వసేనానికీ మధ్య జరిగిన ఒప్పందం కేవలం మసి పూసింది పూర్తి - చెంగ్ అనేవాణ్ణి అమెరికన్ల అనుమతితో, రహస్య సంభాషణల జరపటానికి చాంగ్ కై షేక్, జపాను పంపాడు

వైమానికులూ, టాంకులు నడిపే వాళ్ళుగా, ఫిరంగులు పేల్చేవాళ్లుగా పని చెయ్యటానికి వాలంటీర్లను పోగు చేసి సాధ్యమైనంత త్వరలో వైశాలు పంపవలసిందని పూర్తి - చెంగ్ కోరాడు ఈ కోరికను పాటించవలసిందని హిరియామాని అమెరికన్ కార్యాలయం మాకు సిఫార్సుచేసింది మా జాయకులు ఒక సమావేశం జరిపి, వమ్మకస్తులైన వాలంటీర్లను ఏరటానికి వ్యవధి అవసరమని అమెరికన్లకు చెప్పటానికి నిర్ణయించారు ఏమంటే కొత్తగా ఏర్పడిన పరిస్థితుల ప్రభావం మూలంగా మా మాజీ ఆఫీసర్లలో కొన్ని అహంభావసీయమైన ధోరణులు బయలుదేరాయి డ్రైవర్లుగా, సైకిల్ రిక్షాలవాళ్లుగా, చేపలు పట్టేవాళ్ళుగా, వ్యవసాయకులుగా పనిచేస్తూవుండిన ఆఫీసర్లలో ఈ ధోరణులు మరింత స్పష్టంగా కనిపించాయి ఉదాహరణకు, పూర్వం టాంకులు నడిపి ఓపకాలో ట్రక్కు డ్రైవర్లుగాపనిచేస్తున్నకొందరు, సమ్మెలను నిషేధిస్తూ అమెరికన్ సర్వసేనాని చేసిన ప్రకటనకు విరుద్ధంగా కార్మికులు జరిపే ప్రదర్శనలతో చేరారు అలాగే నియికాలో కొందరు కర్షకులు స్థానిక భూస్వామి ఇంటిపై దాడిచేసినప్పుడు కొందరు సూజీ ఫిరంగి దళం ఆఫీసర్లు వారితోచేరి చేతి యంత్రాల సహాయంతో రాళ్ళురువ్వారు

ఈ సంగతులు అమెరికన్ అధికారులకు తెలుసు అందుచేత మళ్ళీమళ్ళీ తొందరపెట్టవద్దని వారు పూర్తి - చెంగ్‌కు సలహా యిచ్చారు వాలంటీర్లను జాగ్రత్తగా ఏరుతానని మేమన్నది పాకు మాత్రమే దారితప్పిన ఆఫీసర్లపై పూర్తి నిఘా ఉంచనే వుంచాం, వారిని వాలంటీర్లుగా తీసుకునే ఉద్దేశం మాకెంతమాత్రం లేదు. కాస్సారంచేసే ఉద్దేశంతోనే మేము వ్యవధి కోరాం ఏమంటే చైనాలోని పరిస్థితి ప్రమాదకరంగా వున్నది అక్కడి కమ్యూనిస్టులు అన్నిరంగాల్లోనూ ప్రతిఘటన ప్రారంభించారు, చాంగ్‌చున్, ముక్డెన్, తాయ్యూన్ నగరాలను ముట్టడించారు. పాంటూంగ్ గాస్త్రీం పూర్తిగా వారి ఆధీనమైంది కొద్ది కాలంలోనే వారు పీపింగ్, తియెంట్సిన్ ప్రాంతమంతా ఆక్రమించారు

ఈ పరిస్థితులలో మా వాలంటీరు దళాలను వైశాకుపంపటమంటే అగ్నిపర్వత జ్వాలలో బుడిచెంబుతో నీళ్ళు పొయ్యటమే అవుతుంది పరిణామాలేలా ఉంటేనే చూడవలసి ఉంది వైశాలో పరిస్థితి విషమించుతున్నదనే నిర్ణయానికి జనరల్ హెడ్ క్వార్టర్స్‌వారుకూడా వచ్చారు అంతకంటే తాయువాన్‌ను కమ్యూనిస్టుల నుంచి రక్షించటానికి మా కలంటీర్లను పంపటం మంచిదన్నారు మేము అభ్యంతరం చెప్పలేదు ఆ దీవి కొమింటాంగ్‌కు ఆఖరు ఆశ్రయంగా ఉండేటట్టు చూడాలని మా ఉద్దేశం కాదు కాకోపమే దాన్ని గమనించుకుందాం

(సశేషం)

కుర్రవుండ్లను అశ్రద్ధ చేయరాదు

సాధారణంగా దుష్టశిక్షకు ఎక్కువ, దున్నలకూ కర్ర గుచ్చుకొని పుర్లు పడుతూవుంటాయి రైతులు వాటి నిర్లక్ష్యం చేస్తారు ఆ పుళ్ళపైన పేడ, మట్టి పూదలైనవి పడి కాళ్ళు వాపులు మొదలైనవి తయారై, పశువు కుంటిదై పని చేసేందుకు పనికిరాకుండా పోతుంది ఈ పుర్లను రైతులు నిర్లక్ష్యంగా చూస్తే పశువులు చాలకాలం పనికిరాకుండా పోతాయి

కర్ర గుచ్చుకొని పుండుపడినట్లు తెలియగానే పశువును జాగలినుండి ఊడదీసి, పిశాయిల్ నీళ్లతోగాని, పెర్మాంగనేట్ లోషన్‌తోగాని కడగాలి తర్వాత శుభ్రమైన గుడ్డతో కట్టకట్టాలి తర్వాత దగ్గరలోవున్న పశువుల ఆస్పత్రికి తీసుకువెళ్ళి వైద్యం చేయించితే, పశువు త్వరలోనే వ్యవసాయానికి పనికివస్తుంది

మెదడు-దాని ప్రాముఖ్యత

జీవరాశులు పరిణామం ద్వారా సాధించిన అన్నిఅంగాలలోకీ అత్యంత ప్రాధాన్యంగలది మెదడు భూమిమీద అవతరించిన తొలి ప్రాణులకు మెదడు అన్నదే లేదు అది క్రమపరిణామంలో ఏర్పడి, అభివృద్ధి అవుతూ వచ్చింది మిగిలిన ఏవిషయంలోనూ పరిణామం నూటిగా సాగకపోయినా, మెదడు విషయంలో మటుకు చాలా నూటిగా సాగింది పరిణామంయొక్క ఉత్తమ స్థాయిని మానవుడిదని మనం అనుకునేటందుకు ఇది ఒకపెద్ద ఆధారం ఎందుచేతనంటే మానవుడికన్న ఎన్నో వందలరెట్లు ప్రమాణంగల జంతువులు పూర్వం ఉండినై, దయ్యాపులల్లులు 20 టన్నుల దాకాకూగేవి! ఈవాడు మనిషి అదుపాజ్ఞలలో ఉండే ఎద్దులూ, గుర్రాలూ, ఏనుగులూ, మనిషికన్న బలమైనవి ఇతర జ్ఞానేంద్రియాల విషయంలోకూడా మనిషికన్నా కష్టలను మించిన జంతువులెన్నో వున్నాయి మనిషి విల్లిలాగా చీకటిలో చూడలేడు, కుక్కలాగా వాసన పసికట్టలేడు, అతి దూరస్థాయిలో వుండే శబ్దాలను వినలేడు అయినా మనిషి తన బుద్ధిబలంతో సృష్టికి అధిపతి అయాడు

బుద్ధీంద్రియమైన మెదడు ఇతర జంతువులలో ఎట్లాఉన్నదీ, మనిషిలో ఎట్లావున్నదీ గమనించినట్టయితే మనిషి యొక్క ఆధిక్యత సులువుగా అర్థమవుతుంది

పరిణామంలో మొదటి జలచరాలూ, తరవాత ఉభయజీవులూ, వాటి పిమ్మట సరీసృపాలూ (పాకే జంతువులు) ఇంకా తరవాత సస్తన జంతువులూ (పిల్లలకు పాలిచ్చేవి) వచ్చాయి ఈ సస్తన జంతువులలో మనం చూసే జంతువులశేషంతో పాటు మనిషికూడా అన్నాడు వీటన్నిటిలోనూ మెదడు ఎలా ఉన్నదో చూద్దాం

చేపలలో అనేకరకాలలో మెదడు వెన్నుపాముకంటె తక్కువ బరువుంటుంది ఉభయజీవులలోనూ, సరీసృపాలలోనూకూడా మెదడుబరువు వెన్నుపాము బరువుకు దరిదాపు ఉంటుంది సస్తన జంతువులలో జరుగుతూ కుక్కను తీసుకున్నట్లయితే, దాని మెదడు, దాని వెన్నుపాము బరువుకు అయిదు రెట్లుంటుంది మనిషి సన్నిహిత ప్రాణులైన వరహా నరాలలో మెదడుబరువు వెన్నుపాము బరువుకు 15 రెట్లుంటుంది మనిషి దగ్గరకి వచ్చేసరికి మెదడుతో పోలిస్తే ప్రధాన నరాలన్నీ కలిపినా 50 వరంతు మించవు,

ఇతర జంతువుల మెదళ్లు

మనిషికీ, కుక్కకున్న తక్కువ పరిణామం చెందిన ఇతర జంతువులకూ మెదడులోగల లేదా కేవల బరువుతో అగిపోవటంలేదు ఆ జంతువుల మెదళ్ళు ఎట్లా పనిచేసేదీ సూక్ష్మంగా తెలుసుకుందాం

చేపలలో మెదడుయొక్క వెనక భాగమూ, మధ్యభాగమూ మాత్రమే అభివృద్ధి అయినాయి, ముందు భాగం అభివృద్ధి కాలేదు ఈ ముందు భాగం కేవలం ఘ్రాణేంద్రియాన్ని - వాసన చూసే శక్తిని - మాత్రమే కానిచేట్టుగా కనబడుతుంది చేప మెదడులో గల ఈ ముందుభాగాన్ని తీసివేసినప్పటికీ, అదిమామూలుగానే సంచరిస్తుంది ఆహారం దగ్గరికి ఈదుకుంటూపోతుంది తినదగినదేదో, తినదగనిదేదో గుర్తించగలగుతుంది, అపాయమునుంచి పారిపోగలుగుతుంది కాని చేపయొక్క మెదడు మధ్యభాగం తీసివేసినట్లయితే దాని ప్రవర్తన అంతా మారిపోతుంది, అది తనకు కావలసిన విధంగా కదిలే శక్తిని చాలవరకు కోల్పోతుంది

ఉభయ జీవులలో మెదడుముందు భాగం చేపలలోకంటే ఎక్కువ అభివృద్ధికాబటం మాడవచ్చు ఉదాహరణకు, కప్పయొక్క మెదడులో ముందుభాగం తీసివేస్తే దాని సహజ ప్రవర్తనలో చాలా అవకతవకలు ఏర్పడతాయి అయితే రెండుబారాలు కాలంలో ఈ అవకతవకలు వాటంతటవే చక్కబడతాయి

సరీసృపాలలో మెదడు ముందు భాగంలో కొన్ని ప్రాంతాలు కొంత వరకు అభివృద్ధిచెందాయి ఈ ముందు భాగాన్ని తీసివేస్తే జంతువు ప్రవర్తనలో చాలా మార్పువస్తుంది దానికదలికలో అవకతవకలు రాకపోయినప్పటికీ దాని చలనశక్తి చాలాభాగం తగ్గిపోతుంది అది ఆహారంకోసం శోధించదు, ఆహారాన్ని అందుకోదు, మనుషులు దగ్గరికివస్తే దెదరదు

పక్షులలో పైమెదడుకు సంబంధించిన అర్థగోళాలు బాగా అభివృద్ధి అయినై కాని ఈ అర్థగోళాలమీద ఉండే చెక్కు (పల్కలం) బాగా అభివృద్ధి కాలేదు ఈ చెక్కును మాత్రమే తీసివేసినట్టయితే పక్షి యొక్క ప్రవర్తనలో అట్టే వ్యత్యాసం కనిపించదు కాని దానితోపాటు అర్థగోళాలనుకూడా తీసివేస్తే, ముందు మెదడు తీసివెయ్యటంవల్ల సరీసృపాలలో కలిగిన మార్పులే పక్షులలో కలుగుతాయి

వెన్నెముకగల ఇతర జంతువులకూ, సస్తన జంతువులకూ గల ప్రధాన వ్యత్యాసమేమంటే, సస్తన జంతువులలో ముందు మెదడు బాగా అభివృద్ధి అయింది సస్తన జంతువులలో మధ్య మెదడు అంతగా అభివృద్ధికాలేదు ఈ జంతువుల ముందు మెదడు తీసివేసినట్టయితే వాటికి కదిలే శక్తి బొత్తిగా లేకుండాపోతుంది అవి త్వరలోనే చచ్చిపోతాయి వాటిపై మెదడు తాలూకు చెక్కు తీసివేసినా వాటి ప్రవర్తన అస్తవ్యస్తమవుతుంది

పై మెదడు తాలూకు చెక్కు తీసివేసిన కుక్క దానంతట అది ఆహారాన్ని నోటితో అందుకోదు, తన యజమానిని గుర్తించలేదు, ఎవరన్నామీద చెయ్యివేస్తేకరవబోతుంది ముద్దుచేసినా, తట్టినా, తిట్టినా, కొట్టబోయినా అది పట్టించుకోదు పిల్లిని చూసి చలించదు దారికేకైనా తిన్నట్టుగా ఉంటే ఆగిపోయి చాలాసేపు కదలకుండా నిలబడుతుంది ఇలాగే కోతులపై మెదడు తాలూకు చెక్కుతీసివేసినట్టయితే, అది కుక్కలాగా మారటంతో అగక, కాలశక్తిని కోల్పోయి, అస్తవ్యవం నిద్రపోతుంది

పై మెదడు మీద చెక్కును "సెరిబ్రల్ కోర్టెక్స్" అంటారు ఇది ప్రాణుల పరిణామంలో సస్తన జంతువులలోనే బాగా అభివృద్ధి అయింది ఈ తరగతికి చెందిన జంతువులలో జీవచైతన్యం అభివృద్ధిఅవుతూ రావటానికి ఈ "సెరిబ్రల్ కోర్టెక్స్"లో అభివృద్ధే కారణం పరిణామం ముందుకు సాగినకొద్దీ ఈ "చెక్కు" యొక్క వైశాల్యం హెచ్చుసాగింది మానవుణ్ణి చేరుతున్నకొద్దీ పైమెదడు తాలూకు అర్థగోళాలు ఎంతగా పెరిగాయంటే, అవి మిగిలిన మెదడు భాగాలన్నిటినీ పైన కప్పుతున్నాయి "చెక్కు" జంతువులలో నున్నగా ఉండిన ఈ అర్థగోళాల పైభాగంలో క్రమంగా ముడతలిచ్చి, ముడతలిచ్చి ఏర్పడి "చెక్కు"యొక్క విస్తీర్ణం ఎంతో హెచ్చింది మనిషి తాలూకు పై మెదడుమీది చెక్కును ముడతలు విప్పి పరిస్తే దాని విస్తీర్ణం రెండుం బాతిక చదరపు అడుగు అంటుంది ఇదే సుర్రంపై మెదడు తాలూకు చెక్కుయితే చదరపు అడుగులో సగానికి తక్కువ ఉంటుంది!

విస్తృతిలోనేగాక నిర్మాణంలోకూడా మనిషిపై మెదడు తాలూకు చెక్కు ఇతర జంతువులనుమించి చాలా దూరం అభివృద్ధి అయింది ఇందులో 1400 కోట్ల నాడీకణ (నరాలతాలూకు కణాలు) ఉన్నట్టు శాస్త్రజ్ఞులు అంచనావేస్తున్నారు మనిషి మెదడుకు సంబంధించిన ఈ "చెక్కు" ఎంత ప్రాముఖ్యగలదంటే అదిలేకుండా మనిషి జీవించలేడు దానికి కొద్దిపాటి ప్రమాదం జరిగినా తీవ్రమైన దుష్ఫలితాలు కనిపిస్తాయి ఈ చెక్కును గురించి లోతైన ఉత్తరమైన పరిశోధనలు జరిగాయి. వాటిని గురించి మందు మందు తెలుసుకుందాం.

మనిషి మెదడు

వెన్నెముకగల ప్రతి జంతువుకూ పిండదశలో మెదడు మూడు భాగాలుగా ఉంటుంది వీటిని వెనుకభాగం, మధ్యభాగం, ముందుభాగం అనవచ్చు ఇవి మూడూ ఒకదానితో ఒకటి చేరి ఉండటమే గాక, వెనుకభాగం వెన్నుపాముతో చేరి ఉంటుంది

మనిషి మెదడు వెనుకభాగం కొన్ని విభాగాలున్నాయి వెన్నుపాముతో చేరి ఉండే విభాగాన్ని "మెడల్లా ఆబ్లాంగేటా" అంటారు దీనికి మీదుగా, అడ్డంగా ఒక పర్దా లాటిది ఉంటుంది మెడల్లాకు వెనక రెండు అర్థగోళాల రూపంలో ఉపమస్తిష్కం ("సెరిబెలమ్") ఉంటుంది పైన చెప్పినవన్నీ వెనక మెదడుకింద చేరతాయి

వెనక మెదడుతో మధ్య మెదడు చేరి ఉంటుంది మనిషికి ఉండే మొత్తం మెదడులో ఈమధ్యమెదడు చాలా అల్పప్రాయమైనది దీనికిపైన మెదడు ఉంటుంది ఇందులో ముఖ్యమైనవి అర్థగోళాలు, ఇవి కుడి పక్క ఒకటీ, ఎడమపక్క ఒకటీ ఉంటాయి వీటిపై చెక్కు లో

ముఖవాడికి దెబ్బ తగిలినట్టయితే ముఖం తాలూకు కండరాలలో కదిలే శక్తి తగ్గిపోతుంది ఒకప్రక్కకలవాడు మాత్రమే దెబ్బతిన్నట్టయితే ఆ పక్క పుండే కండరాలకే సంకోచ, వ్యాకోచ శక్తి తగ్గిపోతుంది, దాని ఫలితంగా ముఖం రెండో పక్కకు తొలుకుపోతుంది. కండరాల శక్తిని నిర్వహించేది మధ్యమెదడు ఆకస్మికంగా ధ్వనిగాని, శాంతిగాని వచ్చిన వేపు తలతిప్పిచూసేశక్తి జంతువుల ఆత్మరక్షణకు అతిముఖ్యమైనది. ఈ శక్తిని నిర్వహించేదికూడా మధ్యమెదడే

ఉపమస్తిష్కం (సెరిబెలం) పై భాగానకూడా బూడిదరంగు పదార్థం (సూసరాంశం) ఉంటుంది మెదడు యొక్క ఇతర భాగాలకు చేరే సందేశాలూ, అక్కడనుంచి వెళ్ళే హెచ్చరికలూ ఉపమస్తిష్కంద్వారాకూడా పోతాయి ఇదికూడా అవయవాల కదలికను సక్రమంగా ఉండేటట్టు చూస్తుంది కుక్క మెదడునుంచి ఉపమస్తిష్కాన్ని తీసివేసినట్టయితే, అది నేలమీద ఉన్న ఆహారాన్ని పట్టుకోటానికి అనేక యత్నాలు చెయ్యవలసివస్తుంది ఆహారాన్ని అందుకోలేక ముట్టెను నేలకేసి కొట్టుకుంటుంది అంతేగాక ఆ కుక్క నూటిగా నడవలేదు. కాళ్ళు పక్కకు వేసి వంకరగా నడుస్తుంది

మనుషులలోకూడాకొన్ని వ్యాధుల ఫలితంగా ఉపమస్తిష్కం దెబ్బతింటుంది తొలుకుకూడా ఉపమస్తిష్కాన్ని చెడగొడుతుంది తప్పుతాగిన వాడు ఎట్లా కదులుతాడో, ఎట్లానడుస్తాడో మనకు తెలుసు

పై మెదడు తాలూకు అర్థగోళాల పైనఉండేచెక్కు (కోర్టెక్స్,పల్కలం) నరాల చైతన్యానికి గొప్పకేంద్రం పరిసరాలలో కలిగే మార్పులకు అనుగుణంగాశరీరంలో ప్రవర్తన జరగటానికి ఇది సహాయపడుతుంది. జ్ఞానేంద్రియాలనుంచీ, కండరాలనుంచీ,

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

(చెవి) నుంచీ, మూడుమీది చర్మం (టాక్టైల్) నుంచీ, నోట్లోని అమత్వచం (మ్యూకస్ మెంబ్రేన్) నుంచీ వచ్చే "వార్తలు" ఇక్కడికి చేరుతాయి. మెడల్లానుంచి "హెచ్చరికలు" తలలోని అన్ని కండరాలకూ, నోట్లోని లాలాగ్రంథులకూ వెళతాయి సహకారిపాడియొక్క కాళ్ళోళాలద్వారా రక్త ప్రసరణ (గుండె ఆడటం), ఆహారాన్ని జీర్ణం చేయటం, ఊపిరి పీల్చి వదలటం చేసే శరీరభాగాలను మెడల్లా కాపాడుతుంది ముఖభంగిమలనుమార్చటం, ఆహారాన్ని నమలటం, ఆహారం మింగటం, వాంతి చేసుకోవటం, తుమ్మటం, దగ్గటం, లాలాజలం ఉత్పత్తిజేయటం — ఈ ప్రక్రియలకుసంబంధించి "కేంద్రాలు" మెడల్లాలోనూ, "పంతెన" లోనూ ఉన్నాయి. ఈ కేంద్రాలలో ఏ ఒకదానికి దెబ్బతగిలినా అదేసే ప్రక్రియ నిలిచిపోతుంది

శ్వాసకు సంబంధించిన వానిలో వెన్నుపాముకుకూడా ప్రమేయం ఉన్నది అందుచేతనే మెడల్లానుంచీ వెన్నుపాము నుంచి చేసుదేసినట్టయితే వెంటనే శ్వాస ఆగిపోతుంది ఇతర విధంగా మెడల్లాద్వారా జరిగే అనేక ప్రక్రియలలో వెన్నుపాము ప్రమేయం వున్నది.

మెడల్లాలో అనేకకండరాలున్నాయి వీటిలో కొన్ని ముడుచుకునే శక్తి గలవి - సంకోచ కండరాలు, మరికొన్ని సాగే శక్తిగలవి - వ్యాకోచ కండరాలు ఇవి పనిచెయ్యటంవల్లనే మన శరీరం అనేక భంగిమలు ధరించగలుగుతున్నది తూలం నిలబెట్టుకోగలుగుతున్నది ఈ కండరాల శక్తులలో దేనికి భంగం కలిగినా తూలం పోతుంది ఉదాహరణకు, కాళ్ళలో ఉండే వ్యాకోచ కండరాల శక్తితగ్గి, సంకోచ కండరాల శక్తి మామూలుగానేఉన్నట్లయితే మనిషి నిలబడలేడు కాళ్ళు వుడతపడిపోతాయి

మెడల్లా నుంచీ, మూడుమీది చర్మం (టాక్టైల్) నుంచీ, నోట్లోని అమత్వచం (మ్యూకస్ మెంబ్రేన్) నుంచీ వచ్చే "వార్తలు" ఇక్కడికి చేరుతాయి. మెడల్లానుంచి "హెచ్చరికలు" తలలోని అన్ని కండరాలకూ, నోట్లోని లాలాగ్రంథులకూ వెళతాయి సహకారిపాడియొక్క కాళ్ళోళాలద్వారా రక్త ప్రసరణ (గుండె ఆడటం), ఆహారాన్ని జీర్ణం చేయటం, ఊపిరి పీల్చి వదలటం చేసే శరీరభాగాలను మెడల్లా కాపాడుతుంది ముఖభంగిమలనుమార్చటం, ఆహారాన్ని నమలటం, ఆహారం మింగటం, వాంతి చేసుకోవటం, తుమ్మటం, దగ్గటం, లాలాజలం ఉత్పత్తిజేయటం — ఈ ప్రక్రియలకుసంబంధించి "కేంద్రాలు" మెడల్లాలోనూ, "పంతెన" లోనూ ఉన్నాయి. ఈ కేంద్రాలలో ఏ ఒకదానికి దెబ్బతగిలినా అదేసే ప్రక్రియ నిలిచిపోతుంది

శ్వాసకు సంబంధించిన వానిలో వెన్నుపాముకుకూడా ప్రమేయం ఉన్నది అందుచేతనే మెడల్లానుంచీ వెన్నుపాము నుంచి చేసుదేసినట్టయితే వెంటనే శ్వాస ఆగిపోతుంది ఇతర విధంగా మెడల్లాద్వారా జరిగే అనేక ప్రక్రియలలో వెన్నుపాము ప్రమేయం వున్నది.

శరీరంలో అనేకకండరాలున్నాయి వీటిలో కొన్ని ముడుచుకునే శక్తి గలవి - సంకోచ కండరాలు, మరికొన్ని సాగేశక్తిగలవి - వ్యాకోచ కండరాలు ఇవి పనిచెయ్యటంవల్లనే మన శరీరం అనేక భంగిమలు ధరించగలుగుతున్నది తూలం నిలబెట్టుకోగలుగుతున్నది ఈ కండరాల శక్తులలో దేనికి భంగం కలిగినా తూలం పోతుంది ఉదాహరణకు, కాళ్ళలో ఉండే వ్యాకోచ కండరాల శక్తితగ్గి, సంకోచ కండరాల శక్తి మామూలుగానేఉన్నట్లయితే మనిషి నిలబడలేడు కాళ్ళు వుడతపడిపోతాయి

గుడివాడ - ఏలూరు రోడ్డుపైగా ప్రవహిస్తున్న బుడమేరు

కంకర ప్రొడక్షన్స్‌వారి 'పదారమ'లో జానకి

గ్రంథ సమీక్ష

పెన్నేటి పాట

రచన విద్వాన్ విశ్వం

ప్రచురణ
తెలంగాణా రచయితల సంఘం
హైద్రాబాద్.
వెల రూపాయన్నర
ప్రతులకు
విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ 2

రసాత్మకమైన రచన ఏదైనాసరే చదువుతున్నంతసేపు పఠితలకు అనుభవైకవేద్యమగు ఒక ఆనందానుభూతి నిస్తుంది కాని ఒకానొక రచన చదివి కొంతవాత కొన్నాళ్ళపాటు అందులోని దృశ్యాలు, భావాలు, మన హృదయరాళాలలో, నీడలవలె తారాడుతూనే ఉంటాయి ఏకాగ్రచిత్తులమై పని చేయని సమయాల్లో తత్కావ్యరసానుభూతి స్మృత్యాగాధంనుండి పలికిన కదలిపిచ్చి మనలను పరవశులనుచేస్తుంది ఇది ఉత్తమ కావ్యలక్షణం శ్రీ విశ్వం రచించిన "పెన్నేటి పాట" ఈ శ్రేణికి చెందిన కావ్యం ఇది తొలిగా భారతితో అచ్చయినప్పుడే అనేకులను ఆకర్షించింది దీని వైశిష్ట్యమింతిది కాబట్టే చేయితిరిగిన సాహిత్య విమర్శకులు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు పీఠికలో ఈ రచనను "విశ్వం కవితాని రూపాన్నతాండవ"మని పేర్కొంటూ "ఒకమాటలో, ఒకచేయూపులో, ఈ నటరాజు రాయలసీమలోని భూతధరిత్రిమీద నందలిచిన్న పెద్ద ఖండికలెన్నో విసరివైచినాడు" అని ప్రశంసించారు ఇంతగా శర్మగారి మన్ననందిన కావ్యం ఆధునికాంధ్రవాఙ్మయంలో అరుదు

ఇందులోని వస్తువు "రాయలసీమలోని పెన్నేటి గట్టున ఉన్న పల్లెల బ్రతుకు" పల్లెటూరి పేదల బాధాగాథల సభివర్ణించే గేయాలు, ఖండికలు ఎన్నో వెలువడుతున్నవి. ఈ రచనలలోని పదింట తొమ్మిదిపాళ్లలో ప్రస్తుత సమాజవ్యవస్థపై తిరుగుబాటు ప్రకటితమౌతే, రచయిత ఉత్సాహం మాత్రమే కానవస్తుంది ఉత్తమ కళాసృష్టికి ఉత్సాహం తోడు చాలదు మింగటికి అనుభవమూ, రెండవది ప్రతిభా వ్యుత్పత్తులూ అవసరం అనుభూతినుండి పుట్టుకొనివచ్చే ఆవేశమే కళకు జీవం పోయగల శక్తి బుర్రలో ఊహించుకొన్న ఆవేశం తానాకి అపూర్వకళాసృష్టి జేస్తున్నట్లు కవిని భ్రమింపజేయగలదే కాని, ఉత్తమ రచనా రూపొందించజాలదు అనుభవ మెంత అవసరమో ప్రతిభా వ్యుత్పత్తులు అంత అవసరమే ఎందుకని? స్వానుభూతిని పఠితృలో కానుభూతిని మార్చు కవికి కవితాశక్తిని రచయితకు పసాదించునది ఈ ప్రతిభా వ్యుత్పత్తులే ప్రతిభా, భావపై అధికారమూ ఉన్న కవి విశ్వం కాని కతంలో వీరి కలంనుండి వెలువడిన రచన ఏదికూడ రసజ్ఞులూహించిన స్థాయినందుకోలేకపోయింది వీరి "బహుముఖ ప్రజ్ఞ" మాత్రమే వాటిలో ప్రదర్శితమయింది కాని నేడు అదృష్టవశాత్తు, కాను, ఏ పల్లెల బ్రతుకులో భాగంగా పెరిగి పెద్దవాడయ్యాడో ఆ పల్లెల బ్రతుకును గానం చేయడానికి పూనుకొన్నాడు ఈయన ప్రతిభావ్యుత్పత్తులకు అనుభూతి జోడై మొదటిసారిగా వీరి కలంనుండి ఒక ఉత్తమకావ్యం వెలసింది ఆంధ్ర సాహిత్యంలో, ఎల్లెటూరి పేదల జీవితం వస్తువుగా ఉన్న మొట్టమొదటి ఉత్తమకావ్యం కూడ ఇదే.

పెన్నేటి పాటలోని కథ

ఇందులో కథ ఉందంటే ఉంది లేదంటే లేదు కథ ప్రధానమూ కాదు

యాలసీమలో పెన్నేటి గట్టున ఒక (చింతపల్లె) పల్లెలో రంగన్న అనే కూలియువకుడు, రంగన్న పెండ్లాము గంగమ్మ, చేతనవుండి మాటు మణిగే వరకు మంచిన నడుం మెత్తకుండా బండ చాకిరీ చేసినా ఏనాడు కడుపార తినడానికి నోచుకోని ఈ ఆలుమగల దైనందిన జీవిత కథనమే పెన్నేటి పాట

రంగడు "తొలికోడి కూతతో కన్నులు నులుము కొనుచు అందరితో పాటు పెల్లి ఆరుబయిప్రొద్దు" వరకు కాల్య త్రవ్వుతాడు వాని కాల్య క్రింద "ఎర్రోనిచేని" పాలు ఎకరా బురదపడ్డి ఉంది అదే వాని బ్రతుకు టాదరువు కాని "కాల్య త్రవ్వకమ్మె కండలూడ్చు"రంగన్న తండ్రినారపరెడ్డి ఒకప్పుడు "ఊరిలో పెద్ద సంసారి, నాలుగు కాండ్ల సాగుబడిసేయుపట్టాదారు" కాని లౌకికం తెలియని ఉదారులగు మోతుబరి రైతులవలె కక్షికిమిలిచిన ఖర్చుచేసి "చుట్టుపేరి తమ్ముళ్ళకు పంచు ఆక్రమంగల మాటలకుపోని జాలపేని" దివాలాతీసి "ఊరిమోతుబరి రైతు ఉప్పరియై" ఆ కుళ్ళుడు తోనే కళ్ళు మూస్తాడు ఈ అవ రేచు క్రుళ్ళుచు నుండు పాపనికి మానం భరించలేని ఆయన ఇల్లాలు తాయమామకిచ్చి కులతానువు! నీకు మింగినాడో లే దో "రెడ్డిగారింటికి రోజు బరాతము రాగా" పోలుకిడవ భుజానపెట్టి ఊరవాగికి పోతాడు 'దేవరాలు తిరుగాగానే బావిసేర మొదలు, దోవ అంగిపోయి, గుండె దేవ దప్పువరకు" మరి రెడ్డిగారింట్లో పోతుఖానా నిండాలి "అన్ని నీళ్ళేమి సేతులో ఉన్నవారు, పాపమారంగనికి బోధపడనే పడదు" అదయిపోతూనే ఎదల్ కసులక ఇరవపడ్డు దంగాలి ఇంకలో పొద్దుకునుకుతుంది "లాంద రాలు తుడిచి, లాంపులు మట్టించి ముద్దెమీద పరుసమిగులకుండ మంచము లనుజేసి మనిషెత్తు పరుపుల దులిపి పరిచి దోమతెరలు" కడతాడు ఇంత ప్లానికి రెడ్డిగారింట్లో రంగనికి "పూట కోకముంత మజ్జిగ బోతురంతే" పని ముగించుకొని వారిచ్చిన "పుల్లగూర కొంత చల్లకొంత" తీసుకొని తెరపి చిక్కడమే మహాభాగ్యమని రంగడు "ఇల్రివోలె" ఇంటిముఖం పడతాడు - ఇది రంగని నిత్యజీవితం

ఇక గంగమ్మా, పాపం "పదా రేండ్లది, కొంగు నిలుచునంతి వయసు కూడ లేనిది" అయినా, కష్టజీవుల సత్తిపై, వారి జీవితమే వయసుకు మించిన బాధ్యతలను మోపుతుంది "నల్లముపల్లు పెండ్లికని జాగు కు తెచ్చిన పట్టెయుండె, కుప్పలను గొట్టి తెచ్చినది పల్లెకు చీరకు చాలదయ్యె, ఆ కొత్తల కూలి కొట్టు మునకున్ సరిపోవనిదయ్యె, ఇంక శాల్త యటంచు" గంగమ్మ ఊరంకమార్చుంచే గడిచేదెట్లు? కాబట్టి "తన చేత నయిన పని తప్పక చేయదలచె గంగులు, ఆ పైన ఒకొక్కనాడు తన ప్రాణము సాంపకయున్న లోన లోపలనే నలకన్ బిగించుక, పనిన్ విడవాడదు" పైగా పుట్టు పేదరికంలో ఉన్న ఆ లేజవరా లిలో తీగలు సాగే కొద్దీ ఒక టున్నది "తా నొకనాడు, సందు మిన, తక్కువలో నొక పట్టిమిద్దెనో జేసినో వేయుకోవలె, పదింబదిరెక్కలు వంచి ఎట్లా బాకిన తెగించి తీర్చవలె, పడిన కాళ్ళనే", "చినుతులు పడకో పడిశే", "పరపు దప్పడుచు తన పడిశే", "తేయోగ్గ కొక్కనాకదా!" అని క్షామదేవత పదమట్టాలు కావ్యంలోని ప్రతి పుటలోనూ కవి విరిపిస్తున్నాడు

కాని ఈ కరువు గుక్షసీమ చిచ్చు, రాయలసీమ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న మరొక దుష్టశక్తి ఉన్నది అదే భూస్వామ్య వ్యవస్థ క్షామదేవతకైనా కనికరం కలిగి రాయలసీమను అప్పుడప్పుడు వదలిపోవచ్చు కాని క్రమతీవుల మూలుగులు పీల్చివేస్తున్న భూస్వాముల పీడకు అంతంలేనపడదు! ఇదే పెన్నేటిపాటకు పల్లవి

రంగడు పెట్టినాకిరి చేయడానికి వెళ్ళేఇల్లు ఆ ఊరి రెడ్డిగారిది రాయలసీమలో రెడ్డిగారంటే సాధారణంగా ఊరిపై పెత్తనం చలాయించే భూస్వామి అన్నమాట ఆ పెత్తనం సామాన్యమయినదికాదు రెడ్డిగారి 'ఇంటిలో దిగుగాడు ఇంటిపిల్లియను నూరిపెద్ద రైతుల నిలబేయుజాలు" 'ఊరెల్లమ్రింగి ఉచ్చినట్లుగ" ఉన్న రెడ్డిగారి ఇంటిని కవి ఇట్లు వర్ణిస్తున్నాడు

"ఈయింట నున్నంతసేపు-
కోయన్న కోటిసామాను,
ఈ యిల్లుదాటితేనే మొ—
రాయెత్తితే రాయిసీను
ఈ యింటిలో తొంగిచూడ
ఈయూరి చెరుకునీరాదు,
ఈ యూరిలో తొంగిచూడ
ఈ యింటి భూతిమ్ము నీడ"

గోరంత కొమెరాలెన్న దృశ్యమున పరిసరాలను లోగొని యథాతథంగా మన ఎదుట ఉంచినట్లు, పై రెండు పద్యాలు రాయలసీమ గ్రామీణజీవిత యథార్థాన్ని మన ముందు సాక్షాత్కరింపజేస్తున్నవి

భూస్వాము కుటుంబంలోని వారి మన స్తత్వం, నిర్వ్యాపారతతో కూన్యమయిన వారిజీవితం, ఉత్పత్తిలో జేసిన వారి శ్రమ్యం - వీటిచిత్రణ నిశితమైన విశ్వం కవితాదృష్టికి నిదర్శనం రెడ్డిగారి "కొడుకొక్క డింగ్లాండులో ప్రజాస్వామ్య పరిశోధన జరిపివచ్చి" నట "కూతురు పోయినయేడ పాంఫిక శాస్త్రమున పట్టమెంకటి గొనియె"నట కాని "ఇంతచదువున్న, ఘనమున్ . ఈ యింట పెరికి నున్న టయి" "ప్రొద్దు పోకకు చదువు, ప్రొద్దుపోకకు నలిపు" కడకు మెచ్చుకు, అదుకు కూడ ప్రొద్దుపోకేనట

"పెండ్లువారెను మనము" కాబట్టే 'ఊరు మండిపోవుచున్న బళే! రెడ్డిగారి మేడమీద భారతము, రామకృష్ణతో పురాణమ్ము సెప్పును రాము కాస్త్రి రాత్రి రాత్రి" కవి కథచెప్పే పద్ధతిలోనూ ఒక కొత్తదనమున్నది 'అదే పెన్న! అదే పెన్న! నిదానించి నడు!" అని కవి మనలను వెంటపెట్టి కాని పెన్నేటి చాటున నడుస్తాడు 'అక్కడ నేదో కోడిపాటి! కడపడ నున్నదు నేదో లైటెయిటి" అని పల్లె దేవతకు తీసుకొని వెడతాడు అప్పుడే కాల్య త్రవ్వకానికై వచ్చిన రన్నను చూస్తాము అక్కడినుండి రంగని దినచర్యతోపాటు పల్లె "బ్రదుకు నిడదు" వివిధ దృశ్యాలు కండి మనకు అగుపిస్తాయి రెడ్డిగారింటి చాకిరి ముగించుకొని వస్తున్న రంగన్న దోవలో, పురుగు కుట్టి చావుబ్రదుకులమధ్య అల్లాడుతున్న పరసన్నమాచి, జాలిగొని మంత్రగానికోసమై తట్టిపాటుగా పట్టే పొగాకూరికి పయనమైపోతాడు ప్రొద్దుబోయి యింటికి వస్తాడు పరలంతా అటుకులద చిన అలసటతోనూ, జేవిళ్ళతోనూ, మరకడు అర్ధాకలితో బావిసేవకు వెళ్ళాడనే దిగులుతోనూ, దీపానికూడ నోచుకొనని చీకటి కొట్టంలో పేదనపడుతున్న గంగమ్మ మరకడు వచ్చినశబ్దం విని దుఃఖమాపుకోలేక బావురుమంటుంది ఒకరినొకరు కౌగిలించుకొని ఏడుస్తారు. ఇంతలో కోడి కూస్తుంది రంగంపై తెరదించివేసి, కవి ముందుకువచ్చి

—"ఇంక మొదలే మరి నిన్న చాలే!

నిన్నరేయి నేడు వీరికి, నేటికలెగిన రేపుకచ్చును గుండెల నూటకదలు" అని నిట్టూరుస్తాడు

భాషా ఛందస్సులు

ఇందలి భాషా ఛందస్సులగూర్చి ఒకమాట. ఛందస్సు విషయంలో అక్కడక్కడ కొత్త పుంతలు తొక్కినా, కవి మన పూర్వకవు లభిమానించిన ఛందోరూపాలనే ఎక్కువగా స్వీకరించాడు విశ్వం వంటి కవికి మత్తేభ శార్దూలాది వృత్తాలలోని గణయతిప్రాసనియమాలూ లెక్కలోనివికావు ఈ నియమాలను పాటించాడా? అనేంతటి ధారావాహిగా, అప్రయత్నంగా వృత్తాలు నడిచాయి "ఒప్పపాటేతడవై రోకలి పెళ్లిసు"(పే 82)ఇటువంటి ఉదాహరణలెన్నైనా ఇవ్వవచ్చు కాని తమ్ము జయించిన కవులను పైతం ఈ నియమాలు పెట్టే ఇబ్బందులకూ ఇందులో ఉదాహరణలున్నవి "తన కాల్య శే బదిలంబుంబోవరింపకత్తుడు" (పే 14) 'పదిలంబు"కే పాఠకుని మనస్సు చివుక్కుమంటూంటే పైన అనవసరమయిన పూర్ణానుస్వారమూ, బాలదని 'బొదరింపు' శబ్దప్రయోగము! కాని ఇటువంటివి ఎన్నో లేవు

కావ్యంలో రాయలసీమ వాతావరణం సృష్టించడానికై కవికి తోడ్పడిన అసంఖ్యాక సామగ్రిలో ప్రధానమయినది అక్కడి పలుకుబడు - ఇది మాండలికాలకాదు. 80 లక్షల రాయలసీమ ప్రజలు నిత్యమూ వాడే మాటలు ఇటు రాయలసీమ పలుకుబడులూ, అటు తెలంగాణా ప్రజల నడిపారము ఆంధ్రుల వ్యావహారిక భాషలో భాగంగా స్థిరపడిపోగా తెలుగుభాష పరిపుష్టంకాదు, ముక్కోటి ఆంధ్రుల కొక్క వ్యవహారభాషా రూపొందదు ఈ బాధ్యత నెరవేర్చే భారం ప్రధానంగా రాయలసీమ, తెలంగాణా రచయితలది కాబట్టి రాయలసీమలోని పలుకుబడులను కొన్నింటినైనా యావదాంధ్రసాహిత్యలోకానికి ఈ కావ్యం ద్వారా పరిచయం చేసినందుకు విద్వాన్ విశ్వ అభినందనీయులు ఇది తెలుగువిత్తపై అభిమానమున్న ప్రతివాడూ జదివితీరవలసిన కావ్యం

—బి రామచంద్రరావు



సోవియట్‌లో సైనికుల తర్గి విఫలితంగా జర్మనీనుండి ఇళ్ళకు వెళుతున్న సోవియట్ సైనికులు

మెదడు ప్రాముఖ్యం

[4 వ పేజీ తరువాయి]

ఈ రికార్డులనుబట్టి అనేక రకాల వ్యాధులను తెలుసుకోవచ్చు

ఇటీవల సోవియట్ రష్యాలో విజానాన్, అవన్యెవ్ అనే శాస్త్రజ్ఞులు, టెలివిజన్‌లాగా మనిషి మెదడులో జరిగే సంచలనాన్ని చూడటానికి ఒక యంత్రం తయారుచేశారు మెదడులోని 50 ప్రాంతాలనుంచి వచ్చే కరెంటులో ఈ యంత్రంలో వెలుగు రూపంలో కనిపిస్తాయి టెలివిజన్ తెరమీద 50 చుక్కలూ ఒకే విధంగా ప్రకాశించవు ఒకటి చాలా శాంతివంతమైనప్పుడు దా పరిసరాలలో ఉండేవి శాంతి పీనువుయయి పరీక్ష జేయబడేవాడికి ఏదైనా లెక్కచెయ్యమని ఇవ్వగానే "తెర"మీద కొన్ని చుక్కలు శాంతివంత మవుతాయి, చుట్టుపక్కలవాటి శాంతి తగ్గుతుంది లెక్క అయిపోగానే మొదట ప్రకాశించిన చుక్కల శాంతి తగ్గిపోతుంది

ఈ ప్రయోగం పావ్లావ్ చేసి అద్భుత పరిశోధనలను బలపరుస్తున్నది ఈ పరిశోధనలను గురించి ముగా తెలుసుకోండాం

స్వీకారం

ఆసవారిష్టములు
మద్యములు కావు - వాటిపై
నిషేధం తీసివేయాలి.

రచయిత
వైద్య శ్రీ ప్రకాశ చంద్రశతవధి
ప్రతులకు
ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలి,
విజయవాడ

జలపాతం (కథాసంపుటి)
రచయిత
శ్రీ పులిపాక జగన్నాథరావు
వెల పావులా
ప్రతులకు రచయితవేరట,
హిందూకళాశాల, గుంటూరు

స్రవంతి
(హిందీ ప్రచార సమ్మేళన సంచిక)
ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన హిందీ ప్రచారసమ్మేళనం సందర్భంలో స్రవంతి ప్రత్యేకసంచిక వెలువడింది ఇందులో పలువురు పెద్దలు రచించిన సాహితీ పరమైన వ్యాసాలనేకం ఉన్నాయి
ఈ ప్రత్యేకసంచిక వెల 0 8-0
ప్రతులకు
హైద్రాబాద్ హిందీ ప్రచారసభము,
827 రసిడెన్సీ రోడ్డు,
హైద్రాబాదు

ప్రపంచరైతుల్లారా! ఏకంకండి
మూలం శ్రీ ఆచార్యరంగా
అనువాదం
శ్రీ విజయరాజకుమార్
వెల పావలా
రైతాంగ ప్రచురణలు
అరండల్ పేట, గుంటూరు

నవలా రచయితలకు తగు అవకాశం

చైనా ప్రభుత్వ నిర్ణయం

నవలా రచయితలకు ఇతర పరిపాలనా కార్యకలాపాలలో బాధ్యతలను తప్పించి, వారు రచనావ్యాసంగంలో కేంద్రీకరించి పనిచేయడానికి తగు అవకాశ మీయబడిందని, చైనా రచయితలసంఘ కార్యదర్శి కాంగ్‌చో, జూలై 27 వ తేదీన తెలియజేశారు

ఉదాహరణకు 65 ఏండ్ల లిచీ-జెకోను తీసుకొందాం ఈయన జెచ్‌వాన్ రాష్ట్రానికి చెందినవాడు ఈయన 1894-1949 మధ్య చైనాలో జరిగిన మార్పులను ముఖ్యంగా 1911 విప్లవ సంఘటనలను సుదీర్ఘమైన నవలారూపంగా చిత్రించుతున్నారు

ఇందులో మొదటి రెండుభాగాలు గత సంవత్సరం ప్రచురింపబడ్డాయి పాఠకులలో ఈ నవల చాలా ఆసక్తిని రేకెత్తించింది. కాని చైనా పార్లమెంటుకు సభ్యుడుగానూ, జెచ్‌వాన్ యూనివర్సిటీ అధ్యాపకుడుగానూ, చెంగుటూ డిప్యూటీ మేయర్‌గానూ ఉండటంవల్ల ఈనవలను పూరి చేయలేక పోయారు ఇపుడు చైనా రచయితల సంఘం, ఆయన తన్న బాధ్యతలనుండి తప్పించడానికి జెచ్‌వాన్ రాష్ట్ర శాసనసభ అనుమతిని పొందింది. సాహిత్య సృజనలో కాలం వినియోగించడానికి ఆయనకు అవకాశం కల్పింపబడింది

నవలైనా వీర్పడడానికి ముందు చాంగ్ హింగ్ - నూయి రచయితగా ప్రసిద్ధుడు అలాగే షెక్ చుంగ్ - షెక్ కూడా. వీరిద్దరూ ఇపుడు తిరిగి రచనలు ప్రారంభించారు

బాల సాహిత్య రచయితగా నవలా రచయితగా చాంగ్ టీన్-యీ ప్రసిద్ధుడు అస్వస్థత కారణంగా గత రెండేండ్లనుండి వ్రాయడంలేదు ఇపుడు తిరిగి వ్రాస్తున్నారు షాంగ్‌కు చెందిన చిన్‌యీ, షీటో అనేవారు, కాంటన్‌కు చెందిన యూఫెంగ్, ఈశాన్య చైనాలోని పారిశ్రామిక ప్రాంతాలలో పర్యటించుతున్నారు ట్యీ ట్సీన్, యుఫాన్ పరిహద్దు రాష్ట్రంలో పర్యటించుతున్నారు వీరు తమ రచనలకు అవసరమైన సామగ్రిని అక్కడ సేకరించుతారు

చైనాలోని పల్లెల గురించి, చిన్నపట్టణాలగురించి నవలలు వ్రాయడంలో హాటింగ్ ప్రసిద్ధుడు తిరిగి ఆ ప్రాంతంలో రైతుల పరిస్థితిని పరిశీలించడానికి ఆయన వెళుతున్నాడు. ఇదివరలో ఈయన కథలూ, స్కెచ్‌లూ వ్రాసేవాడు చైనా రచయితల సంఘంలో ఈయనకుఉన్న కార్యభారం నుండి తప్పించిన తర్వాత ఇప్పుడు నవలారచనకు కూడ పూనుకొన్నారు

నిరంతరము నూతనశోభ

సూర్యుడు ప్రతిరోజూ క్రొత్తగా కన్పడినట్లే శతాబ్దమునుండి ప్రఖ్యాతిలోనున్న 'లక్ష్మీవిలాస్' హేయిల్‌కూడ నూతనంగా యుండును ఇపుడు మరింత నూతనశోభ నిచ్చుచున్నది మరియు స్వకీయమైన తన ప్రత్యేక స్వభావంచేత ఈ తరంవారి ఆదరణను పైతం పొందుచున్నది 'లక్ష్మీవిలాస్' తన సాంప్రదాయ సిద్ధమైన స్వదృఢత అనమాన సుగుణములవలన అందరిచేత ప్రేమింపబడుతూ, అందరికీ శోభను చేకూర్చుచున్నది

లక్ష్మీవిలాస్
తలమానె

ఎస్. ఎల్. బోస్ & కో, ప్రైవేట్ లిమిటెడ్
లక్ష్మీవిలాస్ భవనం .. కలకత్తా-9.

NEW ARRIVALS FROM THE SOVIET UNION

On Politics & Philosophy

		Rs	As
Poverty of Philosophy	(by K Marx)	0	15
On Britain	(by K Marx, Engels)	2	4
Anti-Duhring, Herr Eugen Duhring's Revolution in Science	(by F Engels)	1	5
Dialectics of Nature	(by F Engels)	1	4
Marx Engels, Selected Correspondence		1	14
Capital Vol I	(by K Marx)	4	15
V I Lenin Selected Works (in 2 Volumes) each		3	12
J V Stalin Collected Works Vol 1 to 7 each		1	8
J V Stalin Collected Works Vol 8 to 13 each		1	4
Recollections of Lenin		0	6

Novels and Short Stories

Childhood, Boyhood and Youth	(by L Tolstoy)	3	0
Towns First Born	(by Y Uspenskaya)	0	2
A Hunter's Sketches	(by Ivan Turgenev)	2	13
Foma Gordeyev	(by Maxim Gorky)	2	10
Short Stories of O Henry		1	5

Books on Soviet Art

Ilya Efimovich Repin	(by D Sarabyanov)	2	0
Indian Art in Soviet Collection		9	2
Tretyakov Gallery A Short Guide		1	0
Russian Museum	,,	1	0
The Hermitage Museum	,,	1	4

Amusing and Instructive Books for Children

Ukrainian Folk Tales		1	8
Russian Folk Tales		1	10
Two Stories about Paints and Pencils (Illustrated in Colour)	(by V Suteyev)	0	5
Lenin's Boyhood and Adolescence	(by A Ulyanova)	0	6
Little Verses for Little Folks	(by A Barto)	0	5
Stories by I Efremov		1	15
Three Bears (Illustrated in Colour)	(by L Tolstoy)	0	6
Little Cock Feather Frock (Illustrated in Colour)		0	6
Fox in a Fix (Illustrated in Colour)		0	5

(Postage Extra)

Available with
Visalaandhra Publishing House,
Buckinghampet (P O), Vijayawada
People's Book House,
Nizamshahi Road, Hyderabad (Dn)

బ్రైటెక్సు
స్టవ్‌లు, లాంతర్లు
మరియు వత్తులు
డాబిల్ ప్రొడక్ట్సు లిమిటెడ్,
131 కానింగ్‌స్ట్రీట్ కలకత్తా-1
మద్రాస్ ఏజెంట్లు: కె రాంసన్ అండ్ కో., (1916)
226 పూనమల్లిహైరోడ్ మద్రాస్-3

రాఘవేంద్ర బీడీ
హిందూ కావేజ్ వెనుక
అగ్రహారం గుంటూరు
సర్వవిధ రోగములకు మహౌషధియా
చికిత్స కేట్లాగు కువ్రాయండి.
డా॥ కె. యస్. యస్. రావు

V/O MEZDUNARODNAYA KNIGA, Moscow 200, U.S.S.R.